19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 04 జూన్ 2025 | పేజీలు : 8


## కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి

◆ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 3 :** క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలకులు కత్తి వెంకటస్వామి, వైద్యుల అంజన్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని పలు మండలాలకు నూతన అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులకు ఆసక్తి గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతంగా ఉంటేనే మనం 2లో


## ఏసిబికి చిక్కిన ఇంచార్జి తహసీల్దార్

◆మధ్యవర్తి ద్వార డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

◆రూ.10వేలునగదు పట్టివేత

◆ఇద్దరిపై కేసు నమోదు

◆కరీంనగర్ ఎసిబి డిఎస్పీ విజయ్ కుమార్



**చురకలు విలేఖరి,రాయికల్ జూన్ 3 :** జగిత్యాల జిల్లా రాయికల్ మండల ఇంచార్జ్ తహసీల్దార్ మధ్యవర్తి ద్వార డబ్బులు తీసుకుంటుండగా కరీంనగర్ ఎసిబి అధికారులు రెడ్ హైండెడ్గా పట్టుకున్న సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. రాయికల్ ఇంచార్జ్ తహసీల్దార్ జటంగుల గణేష్, ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ ఎండి ముజాఫర్ ద్వారా రూ.10వేల నగదు తీసుకుంటుండగా అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. కరీంనగర్ ఎసిబి డిఎస్పీ విజయ్కుమార్ విలేకరులతో మాట్లాడుతూ రాయికల్ మండలంలోని సింగరావుపేట గ్రామ శివారులోని ఒక ఎకరం రెండున్నర గుంటల వ్యవసాయ 2లో

## భూసమస్యల పరిష్కారానికే భూభారతి

◆భూసమస్యల ఆర్జీలతో పాటు సంబంధిత పత్రాలు జత చేసి అధికారులకు ఇవ్వాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**చురకలు విలేకరి, మెట్ పల్లి/ ఇబ్రహీంపట్నం, జూన్ 3 :** భూసమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేస్తోందని, భూసమస్యల ఆర్జీలతో పాటు సంబంధిత పత్రాలు జత చేసి అధికారులకు ఇవ్వాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లాలోని మెట్ పల్లి మండలం పెద్దాపూర్, ఇబ్రహీంపట్నం మండలం లోని పకీర్ కొండాపూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణను భూమి సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుటకై ప్రతిష్టాత్మకంగా చేసిన భూభారతి చట్టం-2025 మరియు భూభారతి నియమావళి- 2025 అమలు పరచుటకై జూన్-3, 2025 వ తారీఖు నుండి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించుటకై ఆదేశాలు జారీ చేశారన్నారు. డివిజన్ లోని అన్నీ మండలాలలోని రెవెన్యూ గ్రామాలలో జూన్ 3 నుండి జూన్-20, 2025 వ తారీఖు వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులలో అధికారుల బృందాలు రెవెన్యూ గ్రామాల వారీగా సందర్శించి రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు .కావున రైతులందరు భూ సమస్యల అర్జీలతో పాటు సంబంధిత పత్రాలు జత చేసి అధికారులకు ఇవ్వాలన్నారు. జగిత్యాల జిల్లాలో జూన్ 3 నుండి జూన్ 20 జరుగబోయే రెవెన్యూ సదస్సుల యొక్క షెడ్యూల్ రెవెన్యూ గ్రామాల వారీగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ , ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వరప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అర్హులకు ఇళ్లు ఇవ్వాలన్నదే సర్కార్ సంకల్పం

◆610 మందికి ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 03 :** అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలన్న సంకల్పంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మానకొండూర్ మండల కేంద్రంలోని కేఎస్సార్ ఫంక్షన్ హాల్ లో వివిధ గ్రామాలకు చెందిన 610 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగానే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఈ విషయంలో ఎలాంటి పైరవీలకు తావు లేదని చెప్పారు. ఇళ్ల మంజూరు ప్రక్రియ ఏటేటా జరుగుతుందని, ఈ దఫా రాని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులకు మరో దఫాలో తప్పకుండా న్యాయం జరుగుతుం దన్నారు. పేదలకు గూడు కల్పించడం లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. పేదలపట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు ఎందుకు కట్టించి ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తున్నదని ఆయన చెప్పారు. ఇది జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ నాయకులు 2లో

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

◆భూభారతి చట్టంతో భూ సమస్యల శాశ్వత పరిష్కారం

◆జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 03 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శెడు ప్రాథమిక పాఠశాలలో, కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ అవగాహనా సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మండలం సైదాపూర్లో,అన్ని మండల కేంద్రాలలో రెవెన్యూ అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ప్రజల నుండి భూ సమస్యల అర్జీలు స్వీకరించామని అన్నారు. ఆయా సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇదే విధంగా జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పిం చాలని సూచించారు. ఆసిఫ్ నగర్, దుర్శెడు గ్రామాల్లో 2లో

## నాణ్యమైన విత్తనం రైతులకు నేస్తం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 3 :** వ్యవసాయ శాఖ,వర్సిటీ ప్రొఫెసర్ జయశంకర్ ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం రైతులకు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండలంలోని బండలింగాపూర్ గ్రామ రైతువేదిక వద్ద సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రమేష్ ప్రతి రెవెన్యూ గ్రామంలోని ముగురు రైతులకు నాణ్యమైన వరి,పెసర విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాన్నీ రైతులు సాగుచేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతులకు అందజేయాలని ఈ పథకం ద్వారా రెండు,మూడు సంవత్సరాలలో ప్రతిగ్రామన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే ముఖ్య ఉదేశ్యం అన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయాధికారి ఏ.దీపిక,ఏఈఒలు భూమేశ్వర్,నరేష్,రాజు,మనోజ్ఞ, మమత,రైతులు ఉన్నారు.

## మురళీకృష్ణ దేవాలయ వార్షికోత్సవం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 3 :** మెట్ పల్లి పట్టణంలోని చైతన్య నగర్ లో గల మురళికృష్ణ దేవాలయ 15వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక దేవత మూర్తులకు పంచామృతాభిషేకం, సహస్ర కలసాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారం లింబాద్రి లక్ష్మీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి జగదీశ్వర్, కట్కం శంకర్, వెలగందుల లక్ష్మీ నరసయ్య, వెలగందుల జలంధర్, పుల్లూరి శ్రీనివాస్, పిపరి చక్రధర్, పల్లికొండ భూమేశ్వర్,ఆనంద్, రాజు, నాంపల్లి కిష్టయ్య, అరిగెల సత్యనారాయణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ సదస్సు లో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి,రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, తహసీల్దార్లు ఎన్.రాజేష్, ఆర్.వెంకటలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏసిబికి చిక్కిన ఇంచార్జి తహసీల్దార్

**మొదటి పేజీ తరువాయి...**

భూమిని గ్రామానికి చెందిన రవి అనే రైతు ఇతరులకు విక్రయించాడు. అట్టి భూమిలో కొంత భూమి కెనాల్కు వెళ్లుతుందని చెప్పి ఇంచార్జ్ తహసీల్దార్ రూ.15వేలు డిమాండ్ చేసాడని డిఎస్పీ తెలిపారు. ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ ద్వార రూ.10వేలు ఇచ్చేందుకు అంగీకారం కుదిరి మంగళవారం రిజేస్ట్రేషన్కు వచ్చారని డిఎస్పీ వివరించారు. రూ.10వేలు మధ్యవర్తి ద్వార తీసుకుంటుండగా రెడ్ హైండెడ్గా పట్టుకున్నట్లు తెలిపారు. ఇరువురిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపుతున్నట్లు ఎసిబి డిఎస్పీ తెలిపారు. ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే ఎసిబి టోల్ ఫ్రీ నెంబర్ 1064కు లేదా వాట్సాప్ నెంబర్ 9440446106 ద్వార ఫిర్యాదు చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**బలంగా ఉంటామని,గ్రామ స్థాయి మండల స్థాయి అధ్యక్షులుగా ఎవరు పోటీ చేయాలనుకున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చుని,దాని ప్రకారం పరిశీల కులు వారి వివరాలు సేకరించి, అధిష్టానం సూచన మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, ఎవరు ఏం మాట్లాడుతున్నారో, ఏం చేస్తున్నారో పార్టీకి అన్ని తెలుసునని,స్థానిక ఎన్నికలలో పార్టీని గెలిపించే విధంగా కార్యకర్తలు నాయకులు కష్టపడాలని, ఇందులో ఎవరి ప్రమేయం ఉండదని, పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న దానికి అందరూ కట్టుబడి ఉండాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,ఉపాధ్యక్షు డు వేముల రాజేశ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్,పట్టణ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్,నాయకులు చిలుముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్, అప్పం తిరుపతి, రాందేని మోగిలి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇళ్లు ఇవ్వాలన్నదే సర్కార్ సంకల్పం

**మొదటి పేజీ తరువాయి...**

ఇందిరమ్మ ఇళ్ల పథకంపై తప్పుడు ప్రచారం సాగిస్తూ నిరుపేదల్లో గందరగోళం సృష్టి స్తున్నారని ఆయన విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూ రు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలకు పూనుకో వాలని, మూడు నెలల్లోగా నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్లను రద్దు చేసి మిగితా వారికి ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, తహసిల్దార్ విజయ్ కుమార్, హౌసింగ్ ఏఈ దుర్గం



మహేశ్, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, దూలం దేవేంద్ర, కోండ్ర సురేశ్,కోండ్రఅశోక్,ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్, మడుపు ప్రేమ్ కుమార్, వాల అంజిత్ రావు,గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి, బోళ్ల మురళీధర్, నరేశ్, మహమూద్, అజహర్, కవిత, వందన, లక్ష్మారెడ్డి, చిరంజీవి, ఎన్.బాపురావు, కనకం కుమార్,మహేందర్,మీస సత్యనారా యణ, ముక్కెర సతీష్, బుర్ర శ్రీధర్, సహదేవ్, అంజయ్య, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రామగిరి సంతోష్, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, బాకారపు రమేశ్, జీడీ శ్యామ్, వరహాల చారి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం

**-నూతన గనులు ఏర్పాటు చేద్దాం**

**-సింగరేణి సి&ఎం డి. బలరాం నాయక్**



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 3 : సింగరేణి అభివృద్ధికి బంగారు బాటలు వేద్దామని నూతన గనులు ఏర్పాటు చేయడం జరుగు తుందని సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక అన్నారు. మంగళవారం సింగరేణి సంస్థలోని 12 ఏరియాల ప్రస్తుత గనుల పరిస్థితి, భవిష్యత్ లో చేపట్టబోయే గనుల సాధన కు అవలంబించాల్సిన కార్యాచరణపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమీక్షలు నిర్వహి స్తూ అధికారులు, ఉద్యోగులకు కర్తవ్య బోధచేస్తున్నారు.ఇందులో భాగంగా సంస్థ ప్రధాన కార్యాలయమైన కొత్తగూడెంలోనే ఉంటూ ఉద్యోగులం దరినీ కలుస్తూ వారిలో స్ఫూర్తి నింపుతున్నారు.ఇటీవల కంపెనీలోని మేనేజర్ స్థాయి అధికారులతో, అలాగే కంపెనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసన్ అధికారులతో, ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎండీ... మంగళవారం ఏరియా జీఎంలతో ఎప్పుడూ లేని విధంగా ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించి భవిష్యత్ పై దిశా నిర్దేశం చేశారు.ఏరియా జీఎంలతో తొలిసారిగా సుదీర్ఘంగా 10 గంటల పాటు ప్రత్యక్ష సమీక్ష నిర్వహిం చారు. కంపెనీ విస్తరణపై అలాగే కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారంలో ఏరియా జీఎంలు పోషించాల్సిన పాత్రను కూలంకశంగా వివరించారు.ఆయా ఏరియాల్లో ఉన్న సమస్యలు, వాటికి సంబంధించిన పరిష్కారాలను సూచిస్తూ సమీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి సాధనలో కీలకమైన ఓవర్ బర్డెన్ తొలగింపులోనూ ఎదురయ్యే సమస్యలను తొలగించేందుకు సంబం ధిత కాంట్రాక్టర్లతోనూ అప్పటికప్పుడే మాట్లాడి వారి ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బొగ్గు నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని స్పష్టం చేశారు. పనుల్లో సమర్థత ప్రదర్శించని వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు.అలాగే నూతన గనులు లేకపోతే ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి తదితర ఏరియాల భవిష్యత్ ఉండదని, ఈ నేపథ్యంలో నూతన గనుల కోసం కూడా ప్రయత్నాలు సాగించాలన్నారు. ముఖ్యంగా అటవీ అనుమతుల సాధన లో ఎలాంటి జాప్యం జరగకూడద న్నారు.భూ గర్భ గనుల్లోనూ నష్టాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంపెనీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శాంతిఖని, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టులో నష్టాల నివారణకు ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఉద్యోగులు యంత్రాలతో షిఫ్ట్ లో పూర్తి పని గంటలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిని అవసరమైతే తొలగిం చాలని కూడా ఆయన ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని గణనీయంగా తగ్గించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కూడా ఆయన సూచించారు.నైనీ లో బొగ్గు ఉత్పత్తి పైనా ఈ సందర్భంగా సమీక్షించారు. బొగ్గు రవాణాను సాఫీగా చేయాల న్నారు.నాణ్యత పెంపుదల చర్యలో భాగంగా సత్తుపల్లి వద్ద ఒక కోల్ వాషెరీ ఏర్పాటుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని కోరారు. కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారా యణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పర్సనల్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్.డి. ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి.పి.పి. ఎ.మనోహర్, ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ జనరల్ మేనేజర్లుపాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

**-పేదవారి సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**-పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం కృషి చేస్తుంది**

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 03 :** మెట్ పల్లి మండలం బండలింగాపూర్ మరియు జగ్గాసాగర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ మెంబర్లతో కలిసి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు గారు అర్హులైన లబ్ధి దారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిర మైండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అన్నారు అందులో భాగం గానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18నెలల వ్యవధిలోనే సుమారు ఒక గ్రామానికి జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు.

# గ్రామ గ్రామనికీ నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం కార్యక్రమం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండల.కేంద్రంలోని రైతు వేదికలో న్యాన్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం అనే కార్యక్రమం మంగళవారం వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమం ప్రారంభం చేశారు జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాల యం ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ,పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. అనతరం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఎలాల వెంకట్ రెడ్డి, డైరెక్టర్ లు గుమ్మల రమేష్,విండో చైర్మన్ బద్దం గోఫి,ఎఇఓ లు రవళిక,



సాయికృప,సాగర్, వినోద్,నాయకులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతి

**-యూత్ కాంగ్రెస్ కోరూట్ల కాంసెన్సీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ రైసుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 03 :** మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో నివేదిత వృద్ధాప్య ఆశ్రమంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ రైసోద్దీన్ ఆధ్వర్యంలో రేగుంట ఆశ్రమంలో ఉన్న వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసిన కోరుట్ల కాంసెన్సీ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రైసుద్దీన్ మరియు వారికి అరటి పండ్లు బిస్కెట్ బెడ్ ప్యాకెట్ అందించిన రైసోద్దీన్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఓయూ జేఏసీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీమ్ భాయ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జావిడి రాజారెడ్డి రేగుంట జలంధర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్ జన్మదిన వేడుకలు

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 03 :** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్ పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్ పుట్టినరోజు సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ , ప్రెస్ క్లబ్ గౌరవ సలహా దారులు దాసం కిషన్ ,ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, కోశాధికారి ఎస్.కె మక్సుద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్ , కార్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్ ,పానిగంటి మహేందర్,కుర్ర రాజేందర్ , బాసెట్టి హరీష్, ముత్యాల రమేష్ ,కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు కుతుబుద్దీన్ పాష, బంటు పేట అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బిట్లు కార్తీక్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్



పుల్ల శ్రీనివాస్ గౌడ్, కంఠం భరత్ , గడ్డం మల్లేష్ , కోట రాజేందర్, చిట్యాల అరుణ్, అభుజర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి భూ భారతి

**-భూ భారతి ద్వారా ఏండ్ల నాటి సమస్య పరిష్కారం**

**-భూ భారతి కార్యక్రమంలో జువ్వాడి నర్సింగ్ రావు**



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి జూన్ 03 :** మండలం విట్టం పేట గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన వినతుల స్వీకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా అభివృద్ధి సంక్షేమం ద్యేయంగా కృషి చేస్తుందని గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఆ ఇబ్బందులను తొలగించేందుకు ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని భూ భారతి చట్టం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జున్ (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2010-2011 లో పదవతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమెళ్ళనం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకొన్నారు. ఆపాత మధుర లను గుర్తుచేసుకొన్నారు. తమ అనుభవాలను ఒకరిని ఒకరు పంచుకున్నారు.

# వైభవంగా ప్రారంభమైన భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి మహొత్సవం





**చురకలు విలేఖరి వీణవంక జూన్ 03 :** వీణవంక మండల పరిధిలోని బొంతుపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి గ్రామదేవతల, పోచమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టాపన మహొత్సవం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. మంగళవారం గ్రామదేవతలకు జలాభిషేకం హెూమం ,తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలందరూ మంగళహారతో వచ్చారు.గ్రామ దేవతల ప్రతిష్టాపనతో గ్రామం ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి గ్రామ ప్రజలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన జువ్వాడి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 3 :** మెట్ పల్లి పెద్ద చెరువు గంగమ్మ ఆలయం వద్ద జరుగుతున్న పనులను మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పరిశీలించారు. ఈ సందర్భంగా గంగమ్మ ఆలయ అధ్యక్షులు పట్టణ గంగపుత్ర సంఘం అధ్యక్షులు సంఘ సభ్యులు జువ్వాడి నర్సింగారావును సన్మానించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ గంగమ్మ ఆలయ కమ్యూనిటీ హాల్ పనులకు ప్రభుత్వం నుండి మూడు లక్షల రూపాయలు మంజూరు చేయిస్తానని, చెరువు ట్యాంక్ బండ్ పనులు త్వరగా చేపట్టేలా అధికారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ ద్వారా నిరుద్యోగులకు వ్యాపారస్తులకు లోను, ఐదు లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, పట్టణ గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ అభివృద్ధి ముందుకు సాగుతుందన్నారు. మత్స్య పారిశ్రామిక కార్మికుల సమస్యలు ఏమున్నా తన వద్దకు రావాలని వాటిని తాను సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు మాన్కాల చిన్నయ్య, ఆర్మూర్ నరేందర్ ,ఆర్మూర్ రాజేష్, కుదుముల సాయన్న, సెక్రెటరీ ఆర్మూర్ గంగారాం, మాన్కాల గంగన్న, ఫర్మీ నరసయ్య, ఆర్మూర్ రంజిత్, పారీపల్లి కిషన్, మాన్కాల పోచయ్య, తోపారపు నాగయ్య, రాజేందర్, దిట్టి దీపక్ పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సునీల్ మరణం తీరని లోటు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 3 :** మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అక్కినపల్లి సునీల్ మరణం పార్టీ, ధర్మపురికి వారి కుటుంబానికి తీరని లోటని డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కర్నె అక్కపెల్లి కల్యాణ మండపంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అయ్యోరి రాజేశ్ కుమార్ అధ్యక్షతన అక్కినపల్లి సునిల్ సంతాప సభ నిర్వహించారు. సునీల్ మృతికి మౌనం పాటించి,చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ సునీల్ అతి తక్కువ సమయంలో పార్టీకి కార్యకర్తల కు దగ్గరై అందుబాటులో వుండి సేవ చేసారని తెలిపారు. పార్టీ లో ఎ కార్యకర్త కు ఆపద వచ్చిన అండగా నిలిచారని ఆయన పార్టీ కి చేసిన సేవ ఎనలేనిదన్నారు ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ,వైస్ ఛైర్మన్ ఇందరపు రామన్న, నాయకులు ఓడ్నాల మల్లేశం, సౌళ్ల భీమయ్య,సంగి శేఖర్,అసిఫ్, స్తంభంకాడి మహేష్,జెట్టి రాజన్న, గడ్డం బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం కోసం కృషి

**-ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ**




**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 3 :** పేదప్రజల సంక్షేమ అభివృధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగారావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బండలింగాపూర్,జగ్గాసాగర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు గ్రామకమిటీ సభ్యులతో కలిసి జువ్వాడి నర్సింగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదప్రజల సొంతింటి కల సహకార కోస ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10సంవత్సరాలలో గ్రామానికి 10ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18నెలల వ్యవధిలోనే సుమారు ఒక గ్రామానికి జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందనీ దీనిలో భాగంగా బండలింగాపూర్ లో 50, జగ్గసాగర్ లో50 ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం గొప్ప విషయమాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి,నాయకులు జంగిటి రాజేందర్, జంగస్వామి,మారు ప్రతాప్,మాకల తుకారాం, దేవస్థానం చైర్మన్ రామాంజరెడ్డి,పిడుగు తిరుపతి, కోరం నవీన్,రవి,పుప్పాల గంగాధర్, లింగారెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదింటి కళ నేరవేరుతుంది

**-కోరుట్ల నియెజిక వర్గ కాంగ్రెస్ పార్టి ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు**

**చురకలు విలేకరి, ఇబ్రహింపట్నం, జూన్ 3 :** ఇందిరమ్మ రాజ్యంలో పెదింటీ కళ నేరవేరుతుందని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీకార్యక్రమంలో కోరుట్ల నియెజిక వర్గ కాంగ్రెస్ పార్టి ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావుఅన్నారు. ఈసందర్భంగా మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు గ్రామకమిటీ సభ్యులతో కలిసి జువ్వాడి నర్సింగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన



హామీ మేరకు పేదప్రజల సొంతింటి కల సహకార కోస ప్రభుత్వం అను నిత్యం కృషి చేస్తుందన్నారు. ఒక గ్రామా నికి జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూ రు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నరు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి




**చురకలు విలేకరి, బీర్పూర్, జూన్ 3 :** జూన్ 3 నుండి 20 వరకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని బీర్పూర్ తహసీల్దార్ గడప సుజాత అన్నారు. మంగళవారం బీర్పూర్ మండల కేంద్రంతో పాటు కోల్వాయి గ్రామంలో రెవెన్యూ సదస్సులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుజాత మాట్లాడుతూ రైతులకు ఏమైనా భూసమస్యలుంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొని రసీదు తీసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి ఉన్నతాధికారులకు ఆదేశాల మేరకు భూసమస్యలను, పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాహుల్, భూభారతి ఆపరేటర్ అభిలాష్, సౌజన్య, శేఖర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జూన్ 3 :** నిరుపేదలకు చౌకధరల దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం,7వవార్డు కాంగ్రెస్ ఇంచార్జి అబ్దుల్ జాకీర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు, రమేష్, ఐలయ్య, రాజయ్య, స్వామి, మల్లయ్య, వెంకటేష్, భాగ్య, పద్మ, వెంకటలక్ష్మి, రమేష్, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములు సేవలు చిరస్మరణీయం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జూన్ 3 :** మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు సేవలు చిరస్మరణీయమని ఏఎంసి డైరెక్టర్ సంగు గంగాధర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి సందర్భంగా కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్. నాయకులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబంలో పుట్టి బడుగు బలహీన వర్గాల నుండి ఈ ప్రాంతంలో బలమైన నాయకుడిగా కొమిరెడ్డి రాములు ఎదిగారని, సుధీర్ఘ రాజకీయ జీవితంలో అన్ని రంగాల్లో వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల సంక్షేమం నిరంతరం కృషి చేశారన్నారు. అలాగే మాజీ మండల అధ్యక్షుడు రైసోద్దీన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని రేగుంట వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కటకం గంగారెడ్డి, హన్మాండ్లు, ప్రణయ్ తేజ, పల్లికొండ ప్రవీణ్, వెల్మల రాంబాబు, ఖాజా అజీమ్, షేర్ భరత్, ముత్యాల రమేష్, రాజారెడ్డి, నర్సయ్య, కృష్ణమూర్తి, ఏల్లేష్, విజయ్ పటేల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రెల్లి కార్మికులను సన్మానించిన వేముల అశోక్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 3 :** గోదావరిఖనిలో రే ల్లి కార్మికులను వేముల అశోక్ ఆధ్వర్యంలో ఆయన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఘనంగా సన్మానించారు. ఒక జవాను బార్డర్లో ఎలాగైతే దేశానికి రక్షణగా ఉంటాడో అలాగే ఈ దేశంలో ఉన్న ప్రజల అందరి ఆరోగ్య రక్షణకై నిరంతరం నిత్యం వారి ప్రాణాలను అడ్డుపెట్టి వ్యక్తి వ్యాధుల బారిన పడకుండా నిత్యం మనుషులు మలమూత్రా వి షేర్జన చేస్తున్న వ్యర్ధాన్ని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తున్న గొప్ప దేశ సేవకులైన సీనియర్ రెల్లి కార్మికులను తన పుట్టినరోజున వారిని శాలువాతో సత్కరించుకుంటున్న అమేజింగ్ స్టార్ రాజకీయ నాయకులు సంఘ సేవకులు సినీ నటులు అశోక్ వేముల మాట్లాడుతూ బార్డర్లో సైనికుడు ఎంత అవసరమో సమాజంలో రెల్లి కార్మికుడు కూడా అంతే అవసరం అని వారిని సమాజం చిన్న చూపు చూడకుండా ప్రభుత్వాలు వారికి ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా వాళ్ళని ఆదుకోవాల్సిన అవసరం మరియు వారికి గృహ వసతి పెన్షన్ వాడి పిల్లలకు ఉచిత చదువులు ఉచిత వైద్య సేవలు సరియైన వేతనలు తదితర అవసరాలు సమకూర్చి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారిని ఎవరు కూడా చిన్న చూపు చూడకుండా సమాజంలో అత్యంత గౌరవ మర్యాదల తో కీర్తించవలసిన అవసరం ఉందని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి గాంధీ ఫౌండేషన్ శ్రీ గాంధీ మాట్లాడుతూ ఇదొక గొప్ప కార్యమని ఇలాంటి ఆలోచన చేసి సమాజంలో వీరికి కూడా గౌరవ మర్యాదలు దక్కాలని అమేజింగ్ స్టార్ కోరుకోవడం చాలా గొప్ప విషయం అని తెలియ జేశారు ఇందులో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ ఎవరి ఊహకు అందని గొప్ప విషయమని ఎవరైనా పుట్టిన రోజుకి తన చుట్టూ ఉన్న నలుగురుతో కేకు కట్ చేసుకుని ఆటపాట ఎంజాయ్ చేస్తూ ఉండే నేటి సమాజంలో ఎవరివల్ల మనమైతే ఆరోగ్యంగా ఉంటామో ఎవరి సేవలు అయితే మనం పొందుతున్నామో వారికి కృతజ్ఞత భావంతో ఉండడం అనేది గొప్ప విషయమని పలువురు వక్తలు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు డాక్టర్ జెవి రాజు దయానంద్ గాంధీ కొమ్మ కుమార్ యాదవ్ నీరటి శంకర్ మేకల శ్రీకాంత్ యాదవ్ ఫిరోజ్ ఖాన్ షరీఫ్ కన్నం రమేష్ ఫయాజ్ డైరెక్టర్ విజయ్ డైరెక్టర్ కొల్లూరు ప్రసాద్ సీనియర్ కళాకారులు దామర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

**-ఆర్డీవో రమేష్ బాబు**



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 03 :** వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో రైతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు అన్నారు. మంగళవారం బేతిగల్ గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొని పర్యవేక్షించిన ఆర్డీవో రైతులు దరఖాస్తు లను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకున్నారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో ఈనెల 3 వ తేదీ నుండి 20 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సమస్యలన్నీ సునాయాసంగా పరిష్కారం అవుతాయని భూభారతిలో ప్రతి సమస్యకు పరిష్కార ఉందని అన్నారు .ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి లో రైతులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలని భూ సమస్య ఉన్న ప్రతి ఒక్క రైతు ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 155 దరఖాస్తులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజిత, ఏఎస్ ఓ రమేష్, ఆర్ ఐ లు రవి, నర్సయ్య , మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాసాడి చొక్కరావు, మాధవరావు, మడ్డి అనిల్, రైతులు పాల్గొన్నారు.

# భూభారతితో భూసమస్యలకు సత్వర పరిష్కారం





**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ జూన్ 03 :**

ముంజంపల్లి రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ధరణి వల్ల ఎదురైన భూసమస్యలను భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో భూభారతిపై నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి వల్ల రైతులు, భూ యజమానులు లేని సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిందని, అనేక రకాలుగా మోసాలకు గరయ్యారన్నారు. పదేళ్లుగా ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం మేధోమధనం చేసి భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని ఆయన వివరించారు. భూ భారతి వల్ల రైతులకు, భూ యజమానులకు మేలు జరుగుతుందే తప్ప భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. భూభారతితో అక్రమాలకు అవకాశం ఎంతమాత్రం లేదని, అధికారులెవరైనా ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవె న్యూ చట్టం తయారుచేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారుచేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందన్నారు. ఈ సదస్సులో మానకొండూర్ మండల తహసీల్దార్ విజయ్ కుమార్, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మ్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మీస సత్యనారాయణ, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి దూలం దేవేంద్ర, కవిత, వందన, కోంద్ర సురేశ్, కోంద్ర అశోక్, ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్ మడుపు ప్రేమ్ కుమార్, వాల అంజిత్ రావు, గొల్లెన కొమురయ్య, బోళ్ల మురళీధర్, నరేశ్, మహమూద్, అజహర్, లక్ష్మారెడ్డి, చిరంజీవి, ఎన్. బాపు రావు, కనకం కుమార్, మహేందర్, ముక్కెర సతీష్, బుర్ర శ్రీధర్, సహదేవ్, అంజయ్య, లక్ష్మారెడ్డి, రా, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి పురస్కారంకు ఎంపికైన బిల్లా శ్రీదేవి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 3 :** వసుంధర విజ్ఞానమండలి స్ఫూర్తి పురస్కారం అవార్డుకు గోదావరిఖని చెందిన బిళ్ళ శ్రీదేవి ఎంపికయ్యారు. గత రెండు దశాబ్దాలుగా సామాజిక సేవలు అందిస్తున్న ఎన్టిపిసి ప్రాంతానికి చెందిన బిల్లా శ్రీదేవి ఈనెల 10వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవ సభలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. తాను చేస్తున్న సేవకు గుర్తింపుగా వసుంధర విజ్ఞాన వికాస మండలి జూరి కమిటీ నిర్వాహకులు మధు ధర్మ రెడ్డి శ్రీదేవిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.

## అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

**-మంథని మత్స్యశాఖ అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్**





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) జూన్ 3 :** మంథని మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డ్ బోయిన్ పేట్ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని మంథని మత్స్యశాఖ అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బోయిన్ పేట్ కు ప్రధాన రహదారిలా ఉన్న రెండు రోడ్లకు కలిపి ఉన్న రహదారిని గత సంవత్సర కాలంగా నత్తనడకన పనులు చేస్తూ ఇటీవల రెండు నెలల క్రితం కంకర వేసి వదిలేసి ఇప్పటి వరకు దానిని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోయిన్ పేట్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు.

## అమ్మ పరివార్ సంస్థ ఆధ్వర్యంలో చేయూత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 3 :** అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్విరామంగా నిర్వహించే "గిఫ్ట్ ఏ స్మైల్ " కార్యక్రమంలో భాగంగా, స్థానిక గోదావరిఖని జనగామ గ్రామ వాస్తవ్యుడు, కళాకారుడు సంబోదుల కొమురయ్య, కు నగదు తో పాటు సామగ్రిని అందజేశారు. గత కొన్ని రోజుల నుంచి అనారోగ్య పాలై, పక్షవాతం బారిన పడి, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులతో, దుర్భరమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారని, తినడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని సామాజిక మాధ్యమం ద్వారా తెలుసుకున్న అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, మంద నాగరాజు అమ్మ పరివార్ సంస్థ ధాత అఖిలేష్ ఆర్థిక సహాయంతో, సంబోదుల కొమరయ్య కుటుంబానికి, 25 కిలో రైస్ బాగ్, నిత్యవసర సరుకులు కిరాణా సామాగ్రి, సుమారు 2500 రూపాయల సరుకులను నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాగరాజు మాట్లాడుతూ, గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాలకు అమ్మ పరివార్ ద్వారా లబ్ధి చెందుతుందని, ఈ నిర్విరామ కార్యక్రమాలకు సహకరిస్తున్న అమ్మా పరివార సంస్థ దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు, ఇంకా ఈ కార్యక్రమంలో అమ్మ పరివార్ సంస్థ శ్రేయోభిలాషి, తోకల రమేష్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా వైద్యాధికారిని డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 3 :** గ్రామాల్లో ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ అన్న ప్రసన్నకుమారి అన్నారు.చందాపల్లి లో సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి ప్రారంభించారు. చందాపల్లి బస్తీ దవాఖానా యందు సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి ప్రారంభించారు.ఈ ఆరోగ్య శిబిరాలు రోజుకు ఒక గ్రామము లేదా అర్బన్ వార్డు యందు 100 రోజుల వరకు నిర్వహించడం జరుగుతుంది.మంగళవారం జరిగిన సమగ్ర ఆరోగ్య శిబిరంలో 83 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వీరికి వివిద ఆరోగ్య పరీక్షలు అనగా దయాబెటిస్, బి.పి., హిమోగ్లోబిన్, ర్యాండమ్ బ్లడ్ శాంపిల్ పరీక్షలు మరియు క్షయ వ్యాది నిర్ధారణకు స్పూటమ్ పరీక్షలు, ఎక్స్ రే కూడా నిర్వహించారు. వీటితో పాటు పురుషులు మరియు స్త్రీలకు సోకే జననేంద్రియాల అంటువ్యాదులు, తెల్లబట్ట అయ్యేవారికి కూడా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తెలియ జేశారు.ఈ కార్యక్రమములో డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అదికారి (ఎన్.టి.ఇ.పి.), డా. శ్రవణ్ కుమార్, ఆరోగ్య అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాగినేడు, డా. స్వరూప కిరణ్, స్థానిక వైద్యాధికారి, శంకర్ ఐ సి టి సి కౌన్సిలర్, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఇతర సిబ్బంది, ఎన్జీవోస్ పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 03 :** బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.ఈనెల 7న బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్లో నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కలెక్టర్ పమేలా సత్పతి ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా పండుగ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ముస్లిం మత పెద్దలు పలు సూచనలు చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండగ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ఈద్గాల వద్ద అన్ని వసతులు కల్పించాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని అన్నారు. నమాజ్ వేళల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మసీదుల వద్ద పారిశుధ్య చర్యలు చేపట్టాలని,చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేస్టేజ్ కవర్లను పంపిణీ చేయాలన్నారు. ఇండ్లకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలన్నారు.సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. పండగను సామరస్యంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, ముస్లిం మైనారిటీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు ప్రణాళిక బద్ధంగా

# భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు మార్కింగ్ త్వరగా పూర్తి చేయాలి**
**-ఇండస్ట్రియల్ పార్క్ కోసం 70 ఎకరాల ఎంజాయ్ మెంట్ సర్వే చేపట్టాలి**
**-అభివృద్ధి పనుల కోసం అనువైన భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని), జూన్03 :** మంథని పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూమిని ప్రణాళిక బద్ధంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అంగులూరు శివారు వద్ద మంథని లో రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టే శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనువైన భూములు, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాల భూమి,మంథని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం అనుకూలంగా ఉన్న భూమిని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని పట్టణంలో శ్రీపాద మార్గ్, బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అనువైన భూమి రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటనే మార్కింగ్ చేయాలని, ఆర్%ఆ%బీ మార్కింగ్ ప్రకారం రెవెన్యూ అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.బైపాస్ రోడ్ నిర్మాణానికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు 10ఏ మినహాయింపు సాధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అంగులూరు శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాలు సేకరణ కోసం ఎంజాయ్మెంట్ సర్వే ప్రారంభించాలని, పరిశ్రమల జోనల్ మేనేజర్ నుంచి మినహాయింపు తెచ్చుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.మంథని పట్టణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సర్వేయర్లకు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులను ప్రణాళిక బద్ధంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా బొచ్చు చందర్




**చురకలు ప్రతినిధి, హనుమకొండ 03 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షునిగా పరకాలకు చెందిన బొచ్చు చందర్‌ను నియమించిన తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి కి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య కి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి కి, కాంగ్రెస్ సేవాదళ్ సీనియర్ నాయకులు దాడబోయిన మీరస్వామి కి బొచ్చు చందర్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో పాలకుర్తి శ్రీనివాస్, నిట్టె బాలరాజు, చిన్నాల గోనెల్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పెద్దమ్మ తల్లి కొలుపు ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 3 :** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లె గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి కొలుపు ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ముదిరాజ్ కుల బాంధవులు పిల్లి పల్లెలో డప్పు చప్పుళ్ల మధ్య జోగు వేసుకొని తిరుగుతూ అమ్మవారి ఒడిబియ్యాన్ని సేకరించారు.అనంతరం ఆ బియ్యాన్ని అమ్మ వారికి సమర్పించారు. గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ ఈ అమ్మవారు ఉత్సవాలు ఈనెల 5వ తేదీన బలి కార్యక్రమం తో ముగియనున్నాయి. ఇప్పటికే పిల్లి పల్లకి చెందిన వివిధ గ్రామాల్లో నివసిస్తున్న ముదిరాజ్ కుల బాంధవులు పిలిపల్లకు చేరిపోయారు. కొలుపు ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణ నెలకొంది. పెద్దమ్మతల్లి ఆలయాన్ని పూర్తిస్థాయిలో ముస్తాబు చేశారు.

## పర్యావరణ పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్‌గా జంగా చక్రధర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 3 :** బిజెపి పర్యావరణ పరిరక్షణ కమిటీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా జంగా చక్రధర్ రెడ్డిని నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లాలో పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఈ కమిటీ కృషి చేస్తుందని సంజీవరెడ్డి తెలిపారు. జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని పర్యావరణ సమతుల్యత కోసం పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. మొక్కలు నాటడం తో పాటు వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని సమాజంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈనెల 5వ తేదీన పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు నెలల పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. తన నియమకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# సీనియర్ సిటిజెన్ల ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం

**-అవగాహన కల్పించిన హరి ఆశోక్ కుమార్**
**-ఇద్దరు పేద విద్యార్థులకు సైకిళ్ళ బహుకరణ**



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 3 :** సైకిల్ తొక్కడం వలన ఆరోగ్యం పదికాలాలపాటు పదిలంగా ఉంటుందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ అన్నారు.మంగళవారం ప్రపంచ సైకిల్ దినోత్సవంను జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర సైకిళ్ల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సేవలందించిన జగిత్యాల పట్టణ ప్రముఖులు స్వర్గీయ పుప్పాల నారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తమ తండ్రి పుప్పాల నారాయణ యాదిలో ముగ్గురు పేద విద్యార్థులకు సైకిళ్ళు హరి ఆశోక్ కుమార్,పుప్పాలనర్సింగా రావు,పుప్పాల కిశోర్ కుమార్లు బహుకరించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 2018 ఏప్రిల్‌లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రతి సంవత్సరం జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవంగా ప్రకటించిదన్నారు. సైకిల్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వివేకానంద స్టేడియంలో హరి ఆశోక్ కుమార్ సైకిల్ తొక్కుతూ విద్యార్థి జేఏసి ప్రతినిధులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, విద్యార్థి జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దోనూరి భూమాచారి,పెన్షనర్స్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విట్టల్,పట్టణ కోశాధికారి సింగం గంగాధర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,మల్యాల అధ్యక్షుడు ముకుంద దేవరెడ్డి,సయ్యద్ యూసుఫ్,యాకూబ్ హుస్సేన్,విజయ లక్ష్మీ,జలజ,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా పాస్టర్ అసోసియేషన్ హడక్ కమిటీ ఎన్నిక



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 3 :** గడిచిన 8 సంవత్సరాలుగా కొనసాగుతున్న జగిత్యాల జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కోసం నూతన జిల్లా కమిటీ ఎన్నిక కోసం హడక్ కమిటీ ఎన్నుకున్నట్లు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాస్టర్ గసికంటి సమూయేలు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏలీయా మెంగు, కోశాధికారి గిద్యోనులు తెలిపారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని సిఎస్ఐ కమ్యూనిటీ హాల్‌లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ బాధ్యులు మాట్లాడుతూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక కోసం హడక్ కమిటీలో ఐదుగురు పాస్టర్లను ఎన్నుకున్నట్లు వెల్లడించారు.జిల్లాలోని 20 మండలాల అధ్యక్ష, సెక్రటరీల సమక్షంలో హడక్ కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు. గత కమిటీ చేపట్టిన అనేక కార్యక్రమాలు వివరాలు వెల్లడించారు. నూతన జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నికకోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పరిచర్య కొనసాగిస్తున్న పాస్టర్లు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల తేదీ, సమయాన్ని జూన్ 16 తేదీన ప్రకటించనున్నట్లు తెలిపారు.

# భూ భారతితో సమస్యల పరిష్కారం

**-భూభారతి గ్రామసభలో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 3 :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక మొదలెట్టిన భూ భారతి లో సమస్యల పరిష్కారానికై మంగళవారం నుంచి గ్రామ గ్రామాన భూ భారతి గ్రామసభలు ఏర్పాటు చేసింది.ఈ మేరకు మెట్ పల్లి మండల విట్టంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబధిత అధికారులు స్వీకరించారు.ఇందులో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొనీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా కృషి చేస్తుందని గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఆ ఇబ్బందులను తొలగించేందుకు ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని భూ భారతి చట్టం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ ఆకులలింగారెడ్డి,మండల రెవేన్యూ అధికారులు,గ్రామకార్యదర్శి ,చిరంజీవి,ర వీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో భూభారతి గ్రామసభ



**చురకలు విలేఖరి చిగురుమామిడి జూన్ 03 :** కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం,కొండాపూర్ గ్రామంలో తాసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో భూభారతి, గ్రామసభ నిర్వహించారు. వివిధ భూ సమస్యల పైన రైతులు రెవిన్యూ అధికారులకు, తమ ,తమ , బూ సమస్యల పైన అప్లికేషన్ ఫారాలు అందజేసినారు. తాసిల్దార్ రమేష్ మాట్లాడుతూ కొండాపూర్ గ్రామంలో భూభారతి గ్రామసభ నిర్వహించామని, గ్రామసభలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని 33 అప్లికేషన్ ఫారాలు వచ్చినాయని ఆయన తెలియజేశారు, వాటిని పరిశీలించి పై అధికారులకు తెలియజేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తాసిల్దార్ రమేష్, డిప్యూటీ తాసిల్దార్ స్వరూపారాణి, గిర్దవరులు తార దేవి,అరుణ్, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ రెడ్డి, అనిల్, విజయ్, సంతోష్ ,రికార్డ్ అసిస్టెంట్ శ్వేత, అనిత, ప్రవీణ్, కార్యదర్శి అమృత వర్షిని, గ్రామపంచాయితి సిబ్బంది ,రైతులు ,తదితరులు, పాల్గొన్నారు.

## మల్లాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు ప్రారంభం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 03 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి (ఆర్ ఓ ఆర్)చట్టం 2025 అమలులో భాగంగా రైతుల నుండి అర్జీలను స్వీకరించేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును తిమ్మాపూర్ మండలంలో మొదటగా మల్లాపూర్ లో ప్రారంభించినది.రెవెన్యూ సదస్సుకు తిమ్మాపూర్ తాసిల్దార్ కే శ్రీనివాసరెడ్డి, నాయబ్ తాసిల్దార్ రాకేష్ తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు షరీఫ్, అశోక్, సిబ్బంది పాల్గొన్నార రైతుల నుండి సమస్యలను వింటూ అర్జీలను స్వీకరించినైనది. అర్జీలోని అంశాలను అక్కడే చర్చించి రెవెన్యూ రికార్డులను సైతం పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. అర్జీలకు సంబంధించిన సమస్యలకు సంబంధించిన వాటిని పరిష్కరిస్తామని సూచన చేయడం జరిగినది.

## ఎల్వోసీ అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 3 :** జగిత్యాల పట్టణంలోని 19వ వార్డుకు చెందిన బోగ రాజేష్ కిడ్నీ సంబంధిత వ్యాధితో పడుతూ చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులతో బాధపడుతుండగా స్థానిక నాయకులు ఈ విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ బోగ రాజేష్ చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుండి రూ.2.50లక్షల ఎల్వోసిని మంజూరు చేయించారు. మంగళవారం మంజూరైన ఎల్వోసిని రాజేష్ కుటుంబసభ్యులకు అందించగా, ఎమ్మెల్యేకు రాజేష్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్పల్లి సుధాకర్, గంగు మహేష్, రామకృష్ణ రెడ్డి, కూతురు రాజేష్, క్యాదాసు నవీన్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు




**చురకలు విలేకరి,మెట్ పల్లి రూరల్, జూన్ 3 :** మెట్ పల్లి మండలంలోని వెల్లుల శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హుండీ లెక్కింపు జరుపగా మొదటిసారిగా రికార్డు స్థాయిలో లక్ష ఆదాయం దాటినట్లు కార్యనిర్వహణ అధికారి కాంత రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జాతర అనంతరం హుండీ లెక్కింపులో భాగంగా దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారి ముద్దం విక్రమ్ పర్యవేక్షణలో వివిధ సేవా టిక్కెట్లు,అమ్మవారి హుండీ ద్వారా మొత్తం రూ 1,15,366 రాగా, మిశ్రమ వెండి ఎనిమిది గ్రాములు వచ్చినట్లు తెలిపారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున తరలిరాగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూసినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి కే.కాంత రెడ్డీ తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు,కూకట్ల రాజేందర్, గుంటుక కేశవ, రాజం ఉన్నారు.

# బడిబాటను విజయవంతం చేయాలి

**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 3 :** ఈనెల 6 నుండి 19 వరకు జరగబోయే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పొన్నాల గార్డెన్ జగిత్యాలలో పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఎస్సి ప్రతిభ అవార్డుల ప్రధాన ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాలని వారన్నారు విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించాలన్నారు. త్వరలోనే మండల విద్యాధికారి పోస్టులు భర్తీ అవుతాయని, ప్రతి జిల్లా కేంద్రంలో డైట్ కాలేజ్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారన్నారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సిపిఎస్ రద్దు అవుతుందని ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ఇప్పిస్తామని వారన్నారు. ఈ సందర్భంగా 20 మంది మండల టాపర్ విద్యార్థులను సన్మానించారు. 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల153 మంది ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి రాము,విఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మండల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు, మండల జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రేత అరెస్ట్

**- 1.2 కిలోల గంజాయి స్వాధీనం**




**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూన్ 3 :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మరియు కరీంనగర్ రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఆదేశాల మేరకు, ఎస్ఐ కొత్తపల్లి సాంబమూర్తి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బృందం ఈరోజు మధ్యాహ్నం బావుపేట గ్రామంలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో గంజాయి విక్రేతను అరెస్టు చేసి, అతని వద్ద నుండి 1.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, బావుపేట గ్రామంలోని రాంరెడ్డి చికెన్ సెంటర్ ఎదుట ఒక వ్యక్తి నల్లని పాలిథిన్ కవర్‌తో పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా, పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అతని చేతిలోని కవర్‌ను తనిఖీ చేయగా, అందులో గంజాయి వాసన కలిగిన పువ్వులు, మొగ్గలు లభించాయి. విచారణలో నిందితుడు తన పేరు రాంపర్వేష్ సాయిని (46), బీహార్ రాష్ట్రానికి చెందిన వాడినని తెలిపాడు. గత కొంతకాలంగా కూలీ పని నిమిత్తం బీహార్ నుండి బావుపేట గ్రామానికి వచ్చి గ్రానైట్ కంపెనీలో పనిచేస్తున్నట్లు పేర్కొన్నాడు. ఇక్కడ గంజాయి అలవాటు ఉన్నవారికి గంజాయిని విక్రయించి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో బీహార్ వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తి వద్ద తక్కువ ధరకు గంజాయి కొని, ఇక్కడికి తీసుకువచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒక్కో ప్యాకెట్‌ను రూ. 500 చొప్పున అమ్ముతున్నట్లు ఒప్పుకున్నాడు. ఈరోజు కూడా ఎవరికైనా అమ్మాలని అక్కడే నిలబడి ఉన్నట్లు తెలిపాడు. వెంటనే ఎస్ఐ సాంబమూర్తి ఇద్దరు ప్రభుత్వ పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, నిందితుడి వద్ద ఉన్న గంజాయిని తూకం వేయగా సుమారు 1 కిలో 200 గ్రాముల గంజాయి ఉన్నట్లు తేలింది. స్వాధీనం చేసుకున్న గంజాయిని, నిందితుడి వద్ద ఉన్న సెల్ ఫోన్‌ను స్వాధీన పరుచుకొని, నిందితుడు రాంపర్వేష్ సాయినిని అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి, తదుపరి చర్యల నిమిత్తం కోర్టుకు రిమాండ్ తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ గంజాయి పట్టుబడటంలో కీలకంగా వ్యవహరించిన సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ సాంబమూర్తి, సిబ్బందిని సీపీ గౌస్ ఆలం, ఏసీపీ శుభం ప్రకాష్ అభినందించారు.

# వారధి ఇంచార్జీని తొలగించాలని మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి

**-ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగేందర్**



చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 3 : వారధి ద్వారా మేడికల్ కాలేజ్ లో మేరిట్ ప్రకారం కాకుండా రిక్రూట్మెంట్ చేసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల పై విచారణ జరిపించాలని పలుమార్లు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ అసహనం వ్యక్తం చేశారు. ఏ ప్రాతిపదికన వారధి ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారో జిల్లాలోని నిరుద్యోగులకు బహిరంగంగా తేలియజేయాలని డిమాండ్ చేశారు. వారధి ఇంఛార్జి రిటైర్డ్ అధికారి ఆంజనేయులు నితోలగించకుండ ఎందుకు ఉన్నతాధికారులు వేనకేసుకస్తున్నారో జిల్లాలోని నిరుద్యోగులకు వారి తల్లిదండ్రులకు సంబంధిత అధికారులు తేలియజేలన్నారు. కంచే చేను మేసిందని ఇక కావాలి ఏవరుంటారని సంబంధిత అధికారులు నుద్దేశించి ఎద్దేవా చేశారు. జిల్లాలోని వారధి ద్వారా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు మేరిట్ ప్రాతిపదికన కాకుండా డబ్బులు దండుకుని రిక్రూట్మెంట్ చేసారని దానిలో జరిగిన అవకతవకల పై విచారణ జరిపించాలన డిమాండ్ చేస్తూ రాష్ట్రా ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుకి అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఫ్) ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ మాట్లాడుతూ వారధి పేర కరీంనగర జిల్లా కేంద్రంలో ఉద్యోగుల దందా నడుస్తున్న సంబంధిత జిల్లా అధికారులు చర్యలు తీసుకోవటంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకై వారధి కార్యాలయన్ని గత పది సంవత్సరాల కిందట ఏర్పాటు చేశారు అదిప్పుడు అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. 'లక్ష కొట్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగం పట్టు' అన్నా చందంగా వారధి సోసైటి తయారైం దన్నారు ప్రభుత్వ మేడికల్ కాలేజిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై మేరిట్ ప్రాతిపదికన భర్తి చేయాల్సి ఉండగా అన్ని తానై చక్రం తిప్పుతున్న సంబంధిత రిటైర్డ్ అధికారి ఆంజనేయులు తన దగ్గర కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించటం జరిగింది ఇట్టి ఘటనపై పలుమార్లు జిల్లా కలేక్టర్ గారికి ఫిర్యాదు చేసిన పట్టించు కోవటం లేదన్నారు. కంచే చేను మేసింది అన్నా చందంగా ఆ రిటైర్డ్ ఉద్యోగి వ్యవహారిస్తున్న తీరు అసహనంగా ఉందన్నారు సంబంధిత ఇంచార్జీని తోలగించకుండ జాప్యం చేయడం పై నిరుద్యోగులకు పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. మెడికల్ కళాశాల నిర్వహణకై గతేడాది అక్టోబర్/నవంబర్ మరో ఉద్యోగాలకై నోటిఫికేషన్ జారీ చేసి ఆరు నేలలు గడుస్తున్న ఎందుకు రిక్రూట్మెంట్ చేయాట్లేదంటూ ప్రశ్నించారు వారధి ఇంఛార్జి ఆంజనేయులు డబ్బులు దండుకోని అనార్హులకు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారన్న భావన నిరుద్యోగుల్లో రోజురోజుకి బలపడుతుందన్నారు. వారధి సోసైటిలో జరుగుతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అవినీతి అక్రమాల రిక్రూట్మెంట్ అవకతవకలపై బహిరంగ విచారణ జరిపించాలన్నారు పారదర్శకంగా/ మేరిట్ ప్రాతిపదికన ఉద్యోగా నియామకాలు చేపట్టడంలో జిల్లా అధికారులు సంబంధిత కమిటీ విఫలం అయ్యారని అధికారులు ఆడిందే ఆటగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నారన్నారు ఇకనైన మంత్రి వర్యులు శ్రీధర్ బాబు కల్పించుకోని వారధి లో జరిగిన ఉద్యోగాల ఆక్రమాల పై విచారణ జరిపించాలని ఏఐవైఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ డిమాండ్ చేశారు.

## రైతులకు ఎరువులను

# అందుబాటులో ఉంచాలి



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 3 :** రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని విశాల సహకార పరపతి సంఘాన్ని మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట విస్తీర్ణం బట్టి ఎరువులు రైతులకు అందజేయాలని సహకార సంఘాల కార్యదర్శులను ఆదేశించారు. ఎరువుల విక్రయాలపై పలు సూచనలు చేశారు. పంటల విస్తీర్ణం ఆధారంగా రైతులకు ఎరువులు విక్రయించాలని, రైతుల ఆధార్ కార్డ్, పాస్ పుస్తకము జిరాక్స్ కాపీలను తీసుకొని ఎరువులు విక్రయించాలని, పిఓ మిషన్ ఆధారం గానే రైతులకు విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ ఎం శ్రీనివాస్, సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాం, మెట్ పల్లి సహకార సంఘ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

# కరీంనగర్ సిపి ఆకస్మిక తనిఖీలు



**-పశువుల అక్రమ రవాణా నివారణ, పోలీస్ స్టేషన్ల పనితీరుపై పరిశీలన**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 3 :** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం సోమవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పశువుల అక్రమ రవాణా నివారణకు కమాన్పూర్ వడ్డేపల్లి, మొక్కుంపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆయన తనిఖీ చేశారు.

**చెక్ పోస్టుల వద్ద తనిఖీలు :**

చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పోలీస్ కమీషనర్ ఆరాతీశారు. వారు చేస్తున్న తనిఖీల తీరును పరిశీలించి, తనిఖీలకు సంబంధించిన వాహన వివరాల నమోదు మరియు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్టు విధుల్లో ఉన్న సిబ్బందికి వాహన తనిఖీల గురించి బ్రీఫింగ్ ఇచ్చారు. రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత రక్షణ పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. బారికేడింగ్‌ను సరైన క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలిపారు. అలాగే, రేడియం రిఫ్లెక్టింగ్ జాకెట్లు ధరించాలని, టార్చ్ లైట్, ఎల్.ఈ.డి. బ్యాటన్ వంటి పరికరాలను రాత్రి సమయాలలో తప్పనిసరిగా వాడాలని ఆదేశించారు. ప్రతి భారీ మరియు అతి భారీ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు.

**పోలీస్ స్టేషన్ల తనిఖీలు :**

చెక్ పోస్టుల తనిఖీల అనంతరం, పట్టణంలోని కరీంనగర్ ఒకటవ, రెండవ మరియు మూడవ పోలీస్ స్టేషన్లను సైతం కమీషనర్ గౌస్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్ధరాత్రి పోలీస్ స్టేషన్లలో హాజరులో ఉన్న సిబ్బందిని ఆరాతీశారు. డయల్ 100 ద్వారా అందిన ఫిర్యాదులు, వాటి నమోదు తీరు, మరియు సిబ్బంది స్పందించిన తీరుపట్ల ఆరా తీశారు. వివిధ నేరాల్లో పట్టుబడి, పోలీస్ స్టేషన్ల ఆవరణలో ఉన్న వాహనాలపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో పోలీస్ స్టేషన్లలో విధుల్లో ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.